- సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే సంక్షేమ పాలన
- అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్
- అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ప్రచారం
- నేరడిగుంట చౌరస్తాలో చిరు వ్యాపారుల కష్ట సుఖాలు తెలుసుకున్న ఎమ్మెల్యే
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలంటూ విజ్ఞప్తి
- ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు



అందోల్: నేరడిగుంటలో చేపలు తూకం వేస్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్


### సంక్షేమం కావాలంటే

# మళ్లీ బీఆర్ఎస్ రావాలి

అందోల్, నవంబర్ 1: అవ్వా పింఛన్ వస్తుందా.. ఆరోగ్యం ఎలా ఉంది.. అక్కా కారుకు ఓటేసి మల్లొక్క పారి కేసీఆర్ సారును గెలిపియ్యాలే అంటూ అందోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ, చిరు వ్యాపారులు ప్రజలతో ముచ్చటించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, నియోజకవర్గంలో చేపిట్టిన పనులు, చేపట్టాల్సిన పనులను వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మండలంలోని నేరడిగుంట-బ్రాహ్మణపల్లి చౌరస్తాలో బుధవారం సాయంత్రం ప్రచారం నిర్వహించిన క్రాంతికిరణ్ జనంతో మమేకమై ప్రచారాన్ని కొనసాగించారు. ఎమ్మెల్యే మాటామువ్చటకు స్థానికులు సంబురపడ్డారు. స్థానిక గ్రామాల ప్రజలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై డప్పు చప్పుళ్లు, డీజే పాటలకు అనుగుణంగా తీన్మార్ స్టెపులేశారు. సంతలో చేపల ధరను అడిగి తెలుసుకోవడంతో పాటు చేపలు తూకం వేశారు. ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమంకోసం ఎంతో కృషి చేస్తున్నదని, గ్రామాలోని చెరువుల్లో చేపలు పుష్కలంగా లభిస్తున్నాయన్నారు. అందరూ బాగుండాలన్నా, ప్రభుత్వ పథకాలు యథావిధిగా కొనసాగాలన్నా, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలి. కేసీఆర్ సీఎం కావాలని అందుకోసం ఈనెల 30 జరుగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మోసపోయి గోస పడ్తామని, ప్రజలు ఆలోచించి ఓటేయాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ జైపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎంపీపీ బాలయ్య, ఎంపీటీసీ కృష్ణాగౌడ్, సర్పంచ్‌లు లింగాగౌడ్, ప్రవీణ్‌రెడ్డి, నాయకులు పత్తి వీరేశం, భూమయ్య, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష

అల్లాదుర్గం, నవంబర్ 1: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కర్ణాటకలా కరెంట్ గోసపడాల్సిందేనని, ప్రజలారా మీ ఓటు రైతుబంధుకు వేస్తారో లేదా రాబంధులకు వేస్తారో ఆలోచించండని అందోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అప్పాజిపల్లి, కాయిదంపల్లి, అల్లాదుర్గం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ కల్లబొల్లి మాటలు నమ్మొద్దని, కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే తన ధ్యేయమని, కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా పథకాలు అమలు చేస్తామన్నారు.



అల్లాదుర్గం: ప్రచారంలో ఓటు వేయమని కోరుతున్న అభ్యర్థి చంటి క్రాంతికిరణ్

**బీఆర్ఎస్‌లోకి చేరికలు..**

అల్లాదుర్గం మండలంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో భాగంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చౌటకూర్ మండలం సరాఫ్‌పల్లి, అల్లాదుర్గం మండలం కాయిదంపల్లికి చెందిన పలువురు నాయకులు, క్యాకర్తలు మహిళలు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్, పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు అంజియాదవ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు దశరథ్, కాయిదంపల్లి సర్పంచ్ బేతయ్య, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బ్రహ్మం, బీఆర్ఎస్ నాయకులు రామాగౌడ్, పవన్, వరప్రసాద్, సాయికుమార్, ఆశయ్య, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ బీమా ఇంటింటికీ.. ధీమా

మెదక్ పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

### కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు

**మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి**

మెదక్ అర్బన్, నవంబర్ 1: బీఆర్ఎస్ అధికారంలో వస్తే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికీ కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని 1, 2 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో ఆమెకు ప్రజలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్లు, బతుకమ్మ ఆటపాటలు, బీఆర్ఎస్ కార్యకర్తల నినాదాలు, ర్యాలీల మధ్య ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బీమా పథకంతో రాష్ట్రంలోని 93 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఐదు నెలలకే ఆ పార్టీ పాలన చేతులెత్తేసే పరిస్థితి నెలకొన్నదన్నారు. సీఎం కేసీఆర్ ఇక్కడకు వచ్చినప్పుడు మెదక్ అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. మైనంపల్లి హన్మంతరావు కొట్లాటలు పెట్టడం మల్కాజ్‌గిరిలో నడుస్తది కానీ, మెదక్ నియోజకవర్గంలో కుదరదన్నారు. నియోజకవర్గంలో ప్రశాంతంగా ఎన్నికలు జరుగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు ఆలోచించి ఓటేయాలని, కాంగ్రెస్‌కు ఓటస్తే మళ్లీ రాష్ట్రంలో కరెంటు కష్టాలు వస్తాయన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జనవరి నుంచి రూ.5 వేల పింఛన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్‌చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, వార్డు కౌన్సిలర్లు వేదవతి, విశ్వం, నర్వ లక్ష్మీనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కంగ్టిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

## గెలుపు బీఆర్ఎస్‌దే..

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్ రెడ్డి**

కంగ్టి, నవంబర్ 1: బీఆర్ఎస్ పార్టీయే మరోమారు అధికారంలోకి రానున్నదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కంగ్టి మండలంలోని రాంతీర్థ్, నాగూర్(కె), నాగూర్(బీ), తుర్కవడగామ, కంగ్టి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గానికి 11 సార్లు ఎమ్మెల్యేలుగా పని చేసిన కాంగ్రెస్, టీడీపీ నాయకులు నియోజకవర్గాన్ని ఒరగపెట్టిందేమీ లేదన్నారు. అప్పట్లో అనేక సమస్యలు ఉండేవని, అప్పటి ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ఇక్కడి ప్రాంతంలో భూములు అధికంగా ఉన్నప్పటికీ పెట్టుబడి సాయం లేక ప్రజలు వలసలకు వెళ్లేవారని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ రైతుబంధు ప్రవేశపెట్టిన తరువాత కంగ్టి మండలంలో సాగువిస్తీర్ణం ఘననీయంగా పెరిగిందని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పల్లెప్రగతి కార్యక్రమంతో గ్రామాల్లోని సమస్యలను చాలా వరకు పరిష్కరించుకున్నామన్నారు. కంగ్టి నుంచి నారాయణఖేడ్, పిట్లం వరకు డబుల్‌రోడ్డు వేసుకున్నామని తెలిపారు. మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను వివరించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కారుగుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సంగీతావెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ కోట లలితాఆంజనేయులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగారం, వైస్ ఎంపీపీ రేఖాచంద్రశేఖర్‌పాటిల్, సర్పంచ్‌లు శర్ణప్ప, రాజుపాటిల్, సుగుణగంగాధర్, నీలమ్మ ఈరప్ప, వెంకట్‌రెడ్డి, గోదావరిబస్వరాజ్‌పాటిల్, ఎంపీటీసీలు సందీప్‌పాటిల్, గోవింద్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నాగన్నశెట్కార్, కృష్ణ ముదిరాజ్, దిలీప్‌పాటిల్, కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ దండు




ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి గుండ్లపల్లిలో నిర్వహిస్తున్న ప్రచారంలో ప్రజలు, నాయకులు

### నర్సాపూర్‌లో బీఆర్ఎస్ గెలుపు ఏకపక్షమే

**ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

శివ్వంపేట, నవంబర్ 1: నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఏకపక్షమేనని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి నుంచి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. అక్కడ నుంచి కొంతాన్‌పల్లి, గుండ్లపల్లి, మల్లుపల్లి, దొంతి, మగ్దుంపూర్, శభాష్‌పల్లి, పోతారం, తుపాకులపల్లి, గౌతజిగూడ గ్రామాల్లో ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో పదేండ్లల్లో సీఎం కేసీఆర్ సహకారంతో చేసిన అభివృద్ధి పనులే సునీతాలక్ష్మారెడ్డిని గెలిపిస్తాయన్నారు. తాను గతంలో సాధించిన మెజార్టీ కంటే అధిక మెజారిటీతో గెలుపు ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ విడిచిన బాణంగా సునీత అని అన్నారు. అనంతరం సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ మీ ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదిస్తే ఎమ్మెల్యే అన్న మదన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బా మహేశ్‌గుప్తా, జడ్పీ కో-ఆప్షన్ మన్సూర్, ఆత్మకమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, సర్పంచ్‌లు కన్నారం దుర్గేశ్, గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, పెంజర్ల శ్రీనివాస్‌యాదవ్, సోము అశోక్, రంగవల్లి పార్వతీసత్యం, మాధవరెడ్డి, అర్జున్, వెంకటేశ్, ఎంపీటీసీలు నువ్వుల దశరథ, ఆకుల ఇందిరాశ్రీనివాస్, మర్రి సత్తిరెడ్డి, లక్ష్మీకుమార్, బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, కో-ఆప్షన్ సభ్యుడు లాయక్, ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేణుకుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు, సత్యనారాయణ, యాదాగౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, దుర్గం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



మహిళల ఆప్యాయంగా పలుకరిస్తున్న అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి